క్లుప్తంగా

చట్టాలపై అవగాహన అవసరం



మాట్లాడుతున్న జడ్జి శ్రీనివాస్

సత్తుపల్లిటౌన్: విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సత్తుపల్లి ఆరో అదనపు జిల్లా జడ్జి ఎం.శ్రీనివాస్ సూచించారు. సత్తుపల్లిలోని కాకతీయ డిగ్రీ, పీజీ కళాశాలల్లో లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యాన శనివారం నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన మోటారు వాహనాల చట్టం, హిందూ వివాహచట్టాలపై అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడిపితే జరిమానాతో పాటు శిక్ష విధించబడుతుందని స్పష్టం చేశారు. అలాగే, 21ఏళ్లు నిండాకే యువతులకు వివాహం చేయాలని సూచించారు. సీనియర్ సివిల్ జడ్జి ఎస్.కే.మీరా ఖాసీం సాహెబ్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు తేళ్లూరి ఆడమ్స్, న్యాయవాదులు రామకృష్ణ, వెంకట్రావు, ఎస్.విజయ్‌కుమార్, అరుణకుమారి, సాంబశివరావు, సీఐ టి.కిరణ్, కళాశాల కరస్పాండెంట్ కూసంపూడి మధుసూదన్‌రావు, డైరెక్టర్లు జి.శ్రీనివాస్, వీరారెడ్డి, ప్రిన్సిపాల్ సుబ్బారావు పాల్గొన్నారు.

సర్వే త్వరగా పూర్తి చేయండి



కుటుంబ నిర్ధారణ ప్రక్రియను పరిశీలిస్తున్న ఏడీఏ స్వర్ణ విజయ్‌చంద్ర

చింతకాని: రుణమాఫీ కోసం చేపట్టిన కుటుంబ నిర్ధారణ సర్వేను త్వరగా పూర్తిచేయాలని మధిర వ్యవసాయ సహాయ సంచాలకురాలు స్వర్ణ విజయ్‌చంద్ర తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని రైతువేదికలో వ్యవసాయ అధికారులతో సమావేశమై.. సర్వే వివరాలను పరిశీలించారు. ఇప్పటి వరకు మండలంలో సుమారు 858 మంది రైతుల వివరాలను యాప్‌లో నమోదు చేయడం జరిగిందని.. అర్హత ఉండి రేషన్‌కార్డు లేనివారు సుమారు 1,584మంది ఉన్నారన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి నాగయ్య, వ్యవసాయ విస్తర్ణాధికారి తేజ పాల్గొన్నారు.

కేసు నమోదు

ముదిగొండ: మండలపరిధిలోని బాణాపురానికి చెందిన మాదాసు నరేష్(35) ఉరివేసుకుని శుక్రవారం ఆత్మహత్య చేసుకున్న విషయం విధితమే. తన కుమారుడి మానసిక స్థితి బాగాలేక ఎవరికి చెప్పుకోలేక జీవితంపై విరక్తి కలిసి ఆత్మహత్య చేసుకున్నాడని మృతుడి తల్లి నాగమణి శనివారం పోలీస్‌లకు ఫిర్యాదు చేయగా.. ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థులకు అభినందనలు

వేంసూరు: మండలంలోని కందుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ ఉపకార వేతనానికి ఎంపికైన కె.విజయ్, సీహెచ్ పావనిలకు పాఠశాల హెచ్‌ఎం బొంతు శ్రీనివాసరావు రూ.వేయి చొప్పున నగదు అందించారు. జీవశాస్త్ర ఉపాధ్యాయుడు బి.కె నరసింహారావు మెమెంటోలు అందించి అభినందించారు.

వేతనాలు పెంచాలి

సత్తుపల్లిరూరల్: సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచాలని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధు పిలుపునిచ్చారు. శనివారం సత్తుపల్లి సీహెచ్‌పీ వద్ద కాంట్రాక్టు కార్మికులతో పోరుబాట కార్యక్రమంలో భాగంగా ఆందోళన నిర్వహించి మాట్లాడారు. సమావేశంలో సీఐటీయూ నాయకులు విఠల్, సర్వేశ్వరరావు, రవివర్మ, కిషోర్, కార్మికులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

వైరారూరల్: 11 కేవీ విద్యుత్ లైన్ మరమ్మతులో భాగంగా శనివారం ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు విద్యుత్ నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్‌శాఖ ఏఈఈ కుమార్ శనివారం తెలిపారు. వైరా మండంలోని సోమవరం, తాటిపూడి, కోస్తాల, జింకలగూడెం, రెబ్బవరం, గండగలపాడు, స్నానాల లక్ష్మీపురం, ముసలిమడుగు, ఖానాపురం, కొండకొడిమ, స్టేజీపినపాక, సిరిపురం, పూసలపాడుతో పాటు వైరా టౌన్ పరిధిలో వినియోగదారులు సహకరించాలని కోరారు.

గుండెపోటుతో సొసైటీ మాజీ చైర్మన్ మృతి

వైరారూరల్: మండలంలోని గన్నవరానికి చెందిన కాంగ్రెస్ నాయకులుడు గొల్లపూడి సహకార సంఘం మాజీ చైర్మన్ శీలం కృష్ణారెడ్డి (64) శనివారం గుండెపోటుతో మృతిచెందాడు. ఈమేరకు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శీలం వెంకటనర్సిరెడ్డి, నాయకులు శీలం రంగారెడ్డి, యన్నం వెంకటకోటిరెడ్డి తదితరులు కృష్ణారెడ్డి మృతదేహం వద్ద నివాళులర్పించి కుటుంబీకులను పరామర్శించారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

పోషణ అభియాన్ కార్యక్రమం



సత్తుపల్లిరూరల్: సీమంతం వేడుకల్లో సీడీపీఓ కనకదుర్గ, తదితరులు



ముదిగొండలో సీడీపీఓ కమలప్రియ



ఎర్రుపాలెం: మాట్లాడుతున్న ఏసీడీపీఓ కృష్ణశ్రీ

సత్తుపల్లిరూరల్: పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని సీడీపీఓ కనకదుర్గ అన్నారు. శనివారం మండలంలోని కాకర్లపల్లి, రామానగరం గ్రామాలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ అభియాన్ కార్యక్రమంలో ఆమె పాల్గొని.. బాలింతలకు, చిన్నారులకు అవగాహన కల్పించారు. సామూహిక సీమంతాలు, అన్నప్రసన్న కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ రమాదేవి, మహాలక్ష్మి, ఏఎన్‌ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

● తల్లాడ: మండలంలోని అన్నారుగూడెం 5వ అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం నిర్వహించిన పోషణ మాసోత్సవాల్లో.. అన్నారుగూడెం సెక్టార్ సూపర్‌వైజర్ కె.సత్యావతి పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచ్చర్లు ఇమ్మడి పద్మ, ఆర్.సైదమ్మ, పి.కోటేశ్వరి, కె.నాగేంద్ర పాల్గొన్నారు.

● వేంసూరు: వేంసూరు అంగన్‌వాడీ కేంద్రలో సూపర్ వైజర్ కమల ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతలు, చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

● పెనుబల్లి: మండలంలోని కుప్పెనకుంట్ల అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషణ అభియాన్ కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీఓ నిర్మలా జ్యోతి పాల్గొని గర్భిణులను శాలువాలతో సత్కరించి.. చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమ చేపట్టారు. కార్యక్రమంలో తహసీల్దార్ ప్రతాప్, ఏసీడీపీఓ మెరున్నీసా బేగం, తల్లాడ ఏసీడీపీఓ మైబల్లీ, సూపర్‌వైజర్లు రాజ్యలక్ష్మి, మల్లేశ్వరి, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

● కల్లూరురూరల్: ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శనివారం కల్లూరు మండలంలోని పేరువంచ సెక్టార్ పరిధిలో గల ఖాన్‌ఖాన్‌పేట-2 కేంద్రంతో పాటు చంద్రుపట్ల సెక్టార్ పరిధిలోని వెన్నువల్లిలో పోషణ మాసోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బలహీనంగా ఉన్న 20 మంది అంగన్‌వాడీ చిన్నారులకు చెన్నూరులోని ప్రభుత్వ ఆస్పత్రిలో పరీక్షించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు, సుజాత, భవాని, అంగన్‌వాడీ టీచర్ జాహీదా, ఏసీడీపీఓ రత్తమ్మ పాల్గొన్నారు.

● బోనకల్: మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాలలో నిర్వహించిన పోషణ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఐసీడీఎస్ సీడీపీఓ బాలత్రిపుర సుందరి మాట్లాడుతూ.. గర్భిణులు రక్తహీనతకు గురికాకుండా ఐరన్ ఎక్కువగా ఉండే ఆహారాన్ని ఎక్కువ మొత్తంలో తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ రమాదేవి, సీహెచ్‌సీ డాక్టర్ స్రవంతి, అంగన్‌వాడీ టీచర్లు రమాదేవి, నాగమణి, శిరీష, రత్నకుమారి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

● ముదిగొండ: చిరుమర్రి రైతు వేదికలో నిర్వహించిన వేడుకల్లో సీడీపీఓ కమలప్రియ పాల్గొని.. గర్భిణులకు సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీధర్‌స్వామి, వల్లబి పీహెచ్‌సీ వైద్యాధికారి ధర్మేందర్, ఏసీడీపీఓ శారదశాంతి, పర్యవేక్షకురాలు ఉమారాణి, లలితకుమారి, గోపమ్మ పాల్గొన్నారు.

● చింతకాని: మండలంలోని నాగులవంచ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో తహసీల్దార్ కూరపాటి అనంతరాజు పాల్గొని పోషకాహారంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రామయ్య, మండల వైద్యాధికారి ఆల్తాఫ్, ఏసీడీపీఓలు శివకుమారి, సూపర్‌వైజర్లు పద్మావతి, విజయలక్ష్మి, పల్లె దవాఖానా వైద్యులు వేణుమాధవ్, హెల్త్ సూపర్‌వైజర్ జ్యోతిరత్నం తదితరులు పాల్గొన్నారు.

● ఎర్రుపాలెం: మండలంలోని బనిగండ్లపాడు గ్రామంలోని అంగన్‌వాడీలో నిర్వహించిన కార్యక్రమంలో ఐసీడీఎస్ ఏసీడీపీఓ కృష్ణశ్రీ పాల్గొన్నారు. అనంతరం చిన్నారుల బరువు తూకాలు నిర్వహించారు. తల్లులు, చిన్నారులకు స్థానిక పీహెచ్‌సీ డాక్టర్ సాకేత్‌రెడ్డితో వైద్య పరీక్షలు చేయించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు సరిత, సునీత, అంగనవాడీ టీచర్లు తదితరులు ఉన్నారు.

క్రీడలపై యువత ఆసక్తి కనబరచాలి



విజేతలకు బహుమతులు అందజేస్తున్న వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్

ఏన్కూరు: నేటి యువత క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ అన్నారు. స్థానిక గురుకుల విద్యాలయంలో గత రెండు రోజులుగా నిర్వహించిన పాఠశాలల క్రీడాపోటీల్లోని విజేతలకు శనివారం బహుమతులు పంపిణీ చేశారు. పాఠశాలలోని పాఠశాలలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఏటీడీపీ జహీరుద్దిన్, ఎంఈఓ దుగ్గిరాల జయరాజు, ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి, హెచ్‌ఎం కూరకుల సైదయ్య, పీఈటీలు రమేష్, శోభన్, శారద పాల్గొన్నారు.

బాణాపురం పాఠశాలలో..

ముదిగొండ: బాణాపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు శనివారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో బహుమతులు అందజేశారు. బాణాపురం జెడ్పీ పాఠశాల మండల క్రీడల చాంపియన్‌షిప్‌ను గెలుచుకుంది. ప్రతిభ చూపిన 20మంది విద్యార్థులు జోనల్‌స్థాయిలో జరిగే క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం వెంకట్రామిరెడ్డి, వివిధ పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోటీల్లో ప్రతిభ చూపిన ‘శ్రీనిధి కాన్సెప్ట్’విద్యార్థులు..

మధిర: మధిర పట్టణంలోని టీవీఎం పాఠశాలలో నిర్వహించిన మండలస్థాయి క్రీడా పోటీల్లో శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. దీంతో వారిని, శిక్షణ ఇచ్చిన పీఈటీలు శివ, ప్రవీణ్ కుమార్‌లను.. పాఠశాల కరస్పాండెంట్, హెచ్‌శ్రీం బి.అంజన బాబు డైరెక్టర్ సీహెచ్.చందు, ఉపాధ్యాయులు అభినందించారు.

జోనల్ క్రీడా పోటీలకు ఎంపిక..

తల్లాడ: రెండు రోజులుగా మండలంలోని పినపాక డాన్‌బోస్కో పాఠశాలలో నిర్వహించిన మండలస్థాయి క్రీడా పోటీల్లో బాల భారతి విద్యార్థులు ప్రతిభ చూపారు. ఈ నెల 24, 25 తేదీలో డాన్‌బోస్కో పాఠశాలలో నిర్వహించే జోనల్‌స్థాయి క్రీడలకు ఎంపికయ్యారు. జూనియర్, సీనియర్ విభాగంలో 35 మంది విద్యార్థులు జోనల్‌స్థాయి పోటీలకు ఎంపిక కావడంతో వారిని శనివారం బాలభారతి విద్యాలయం కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్, డైరెక్టర్ శ్రావణి, పీఈటీలు అభినందించారు.

ఉప్పలచెలక కేజీబీవీ విద్యార్థులు..



ప్రతిభ చాటిన విద్యార్థినులతో ఉపాధ్యాయులు

పెనుబల్లి: టేకులపల్లి మోడల్ స్కూల్ నిర్వహించిన మండలస్థాయి ఆటల పోటీల్లో ఉప్పలచెలక కేజీబీవీ పాఠశాల విద్యార్థినులు ప్రతిభ చాటినట్లు పాఠశాల స్పెషలాఫీసర్ సీహెచ్ వెంకటరమణ తెలిపారు. దీంతో వారిని అభినందించారు.

సాగునీటి ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం..

వైరా: భారీ వర్షాలకు సాగర్ ఎడమ కాలువ గండ్లతో సకాలంలో పూడ్చకపోతే సోమవారం నుంచి సాగునీటి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు హెచ్చరించారు. శనివారం వైరాలోని బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్‌లో నిర్వహించిన రైతు సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. గండ్లు పడి 20 రోజులైన సకాలంలో ప్రభుత్వం మరమ్మతులు చేయకపోవడం సరికాదని, పంటలు ఎండిపోయిన రైతులకు పరిహారం అందించాలన్నారు. సమావేశంలో రైతు సంఘం బాధ్యులు మేడా శరబంధి, కోటేశ్వరరావు, చంద్రరావు, తిరుమలరావు, చిన్నసత్యనారాయణ, రాధాకృష్ణ, రమణ పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల ర్యాలీ..



కల్లూరు ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం ఇస్తున్న బీజేపీ నాయకులు

కల్లూరు: సాగర్ కాల్వకు త్వరగా మరమ్మతులు చేసి సాగునీరు అందించాలని బీజేపీ ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు అన్నారు. శనివారం కల్లూరు పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నుంచి ఆర్డీఓ వరకు బీజేపీ నాయకులు ర్యాలీగా వెళ్లి.. కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. గండ్రు పూడ్చకపోవడంతో వేలాది ఎకరాలు ఎండిపోతున్నాయన్నారు. కార్యక్రమంలో జిల్లా కిసాన్‌మోర్చా అధ్యక్షుడు కిరణ్, నియోజకవర్గ కన్వీనర్ వీరంరాజు, జిల్లా క్యాదర్యులు సుదర్శన్ మిశ్రా, నాయుడు రాఘవరావు, జిల్లా ఎస్సీ మొర్చా ఉపాధ్యక్షుడు నరేష్, మండల ప్రధాన కార్యదర్శి పుల్లారావు, సుబ్బారావు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

సీడీఎంఏ డైరెక్టర్‌ను కలిసిన మున్సిపల్ చైర్మన్



సీడీఏంఏ డైరెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్

వైరా: వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ శనివారం హైదరాబాద్‌లోని కమిషనర్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (సీడీఏంఏ) డైరెక్టర్ పీవీ గౌతమ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ప్రత్యేక నిధులు కేటాయించి వైరా మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు దేవళ్ల గోవిందరావు ఉన్నారు.

పిల్లల చదువులపై తల్లిదండ్రులు శ్రద్ధ వహించండి



తనికెళ్ల పీఎస్‌లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఏఎంఓ రవికుమార్

కొణిజర్ల: తల్లిదండ్రులు తమ పిల్లల చదువులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ రవికుమార్ అన్నారు. శనివారం మండలంలోని తనికెళ్ల హరిజన వాడ ప్రాథమిక పాఠశాలలో తల్లింద్రుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రవాస భారతీయుడు వాసవి అసోసియేషన్ వారి సహకారంతో అందజేసిన రూ.25 వేలు విలువైన పుస్తకాలతో కూడిన గ్రంథాలయాన్ని ప్రారంభించారు. చిన్నారులకు మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం తల్లులకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం వాసిరెడ్డి రామ్మోహన్‌రావు, సీఆర్‌పీ రమేష్ పాల్గొన్నారు.

కొర్లగూడెం ప్రాథమిక పాఠశాలలో..

కల్లూరురూరల్: మండలంలోని కొర్లగూడెం ప్రాథమిక పాఠశాలలో శనివారం నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశంలో హెచ్‌ఎం చక్రవర్తి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థుల విద్యాప్రగతి గురించి ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు వివరించారు. తల్లింద్రులు మాట్లాడుతూ.. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఉపాధ్యాయలు కృష్ణబాబు, సీహెచ్ వీరస్వామి, కె.విజయ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి రాంప్రసాద్, గ్రామస్తులు పాల్గొన్నారు.

కేజీబీవీలో..



మాట్లాడుతున్న ఎంఈఓ ప్రభాకర్‌రావు

ఎర్రుపాలెం: మండలంలోని కేజీబీవీలో నిర్వహించిన పేరెంట్స్ మీటింగ్‌లో ఎంఈఓ ప్రభాకర్‌రావు మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్ కోసం తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో సీఎంఓ రాజశేఖర్, పాఠశాల సూపరిండెంట్ కె.సరిత, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

స్వచ్ఛతా హీ సేవాతో గ్రామాల పరిశుభ్రత



మాట్లాడుతున్న ఎంపీడీఓ నాగేశ్వరరావు

సత్తుపల్లి: స్వచ్ఛతా హీ సేవాతో గ్రామాల పరిశుభ్రత సాధ్యమవుతుందని ఎంపీడీఓ నాగేశ్వరరావు అన్నారు. శనివారం మండలంలోని కిష్టారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐటీసీ ఎంఎస్‌కె, ఆదర్శ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యాన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కార్యదర్శి రమణ, హెచ్‌ఎం శ్రీనివాసరెడ్డి, లక్ష్మి సిబ్బంది పాల్గొన్నారు.

పండ్రేగులపల్లి పాఠశాలలో..

ముదిగొండ: స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా మండలంలోని పండ్రేగుపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శనివారం నిర్వహించిన ఆటల పోటీలను ఎంపీడీఓ శ్రీధర్‌స్వామి ప్రాభించి మాట్లాడారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శైలజ పాల్గొన్నారు.

గ్రామాల్లో.. వైద్య శిబిరాలు

బోనకల్: మండలంలోని రావినూతల, రాయన్నపేట గ్రామాల్లో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక వైద్యశిబిరాలు నిర్వహించారు. వైద్యాధికారి స్రవంతి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ శ్రీనివాసరావు, హెల్త్ సూపర్‌వైజర్ దానయ్య, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

‘విజయ’లో విద్యార్థులకు శిక్షణ

కొణిజర్ల: మండలంలోని తనికెళ్ల సమీపంలో గల విజయ ఇంజనీరింగ్ కళాశాలలో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్, నాలెడ్జ్ (టాస్క్) వారి ఆధ్వర్యంలో ప్రోగ్రామింగ్ ఎసెన్షియల్ ఫర్ పైతాన్ అనే అంశంపై నిర్వహించిన మూడు రోజుల శిక్షణా కార్యక్రమం శనివారంతో ముగిసింది. టాస్క్ రిసోర్స్ పర్సన్ భానుప్రదీప్ బీటెక్ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ట్రైనింగ్, ప్లేస్‌మెంట్ డైరెక్టర్ డాక్టర్ ఆయేషా తరుణమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైస్ ప్రిన్సిపాల్ చిన్నయ్య, డీన్ శ్రీనివాసరావు, వివిధ విభాగాల హెచ్‌ఓడీలు పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నదానం

వైరారూరల్: మండలంలోని గన్నవరం గ్రామంలో బహుజన అభ్యుదయ సేవా సమితి ఆధ్వర్యంలో వృద్ధులకు నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని శనివారం ప్రభుత్వ పాఠశాల హెచ్‌ఎం రాంబాబు ప్రారంభించారు. నిరుపేద వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని దాతలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో బహుజన అభ్యుద సేవా సమితి బాధ్యులు ఆదూరి ఆనందం, ఆదూరి మణి, మోదుగు వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలు అమలు చేయాలి

సీపీఎం గ్రామసభల్లో నాయకులు



మాట్లాడుతున్న సీపీఎం వీరభద్రం

ఏన్కూరు: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు భూక్యా వీరభద్రం కోరారు. శనివారం మండలంలో నిర్వహించిన సీపీఎం మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. పేదలకు ఇళ్లు, ఇండ్లస్థలాలు, పోడు రైతులకు హక్కుల కోసం పోరాటం చేస్తున్నది సీపీఎం అని గుర్తు చేశారు. కార్యక్రమంలో నాయకులు సత్యనారాయణ, నాగేశ్వరరావు, బాలాజీ, రాములు, లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం గ్రామశాఖ కార్యదర్శుల ఎన్నిక..

కల్లూరురూరల్: మండలంలోని తాళ్లూరు, వెంకటాపురం సీపీఎం గ్రామ మహాసభలు శనివారం నిర్వహించారు. గ్రామసభలలో సీపీఎం గ్రామశాఖ కార్యదర్శులను ఎన్నుకున్నారు. తాళ్లూరు గ్రామ శాఖ కార్యదర్శిగా రాజులపాటి రాములును ఎన్నుకోగా.. వెంకటాపునానికి పోంబత్తిని కృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి వెంకటేశ్వరరావు, నాయకులు రమేష్, కృష్ణార్జున్‌రావు పాల్గొన్నారు.

లంకపల్లి సుందరయ్య కాలనీలో..

పెనుబల్లి: మండలంలోని లంకపలి సుందరయ్య కాలనీలో సీపీఎం మహాసభ నిర్వహించగా.. ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు చలమాల విఠల్‌రావు పాల్గొని పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం సీపీఎం కార్యదర్శిగా పోతిని బుచ్చయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి తిరుపతిరావు, ప్రజా సంఘాల నాయకులు చిరంజీవి, నాగమణి, గుడిమెట్ల బాబు, భద్రం, కృష్ణవేణి, లక్ష్మయ్య, అప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు గ్రామంలో..

చింతకాని: మండలంలోని ప్రొద్దుటూరు గ్రామంలో నిర్వహించిన సీపీఎం మహాసభలో ఆ పార్టీ మండల కార్యదర్శి మడుపల్లి గోపాలరావు పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం త్వరగా సాగర్ జలాలు అందించి రైతులను ఆదుకోవాలని తెలిపారు. అనంతరం పార్టీ గ్రామశాఖను ఎన్నుకున్నారు. గ్రామ శాఖ కార్యదర్శిగా పులి యజ్ఞనారాయణ, సహాయ కార్యదర్శిగా గోసు ముత్తయ్య ఎన్నికైనట్లు తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు జానికి రాములు, బసవయ్య, సత్యనారాయణ, నరేష్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యంతో చదవండి



ఎమ్మెల్యే రాగమయి, దయానంద్ దంపతులను సత్కరిస్తున్న కళాశాల యాజమాన్యం

సత్తుపల్లిటౌన్: విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదవాలని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి ఆకాంక్షించారు. శనివారం పట్టణంలోని శ్రీలక్ష్మీప్రసన్న ఫంక్షన్‌హాల్‌లో శాంతినికేతన్ జూనియర్ కళాశాల ఫ్రెషర్స్‌డే వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. అనంతరం కళాశాల యాజమాన్యం ఖమ్మం వరద బాధితులకు రూ.5వేలు విరాళాన్ని అందించింది. అనంతరం ఎమ్మెల్యే దంపతులను సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఆనంద్, కళాశాల చైర్మన్ శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపాల్ మమంద్రారెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చైతన్య స్కూల్ చిన్నారుల వితరణ..

పట్టణంలోని గుడిపాడులోని చైతన్య టెక్నోస్కూల్ చిన్నారులు, ఉపాధ్యాయులు, యాజమాన్యం కలిసి ఖమ్మం వరద బాధితుల సహాయార్థం రూ.20వేల నగదుతో పాటు రెండు క్వింటాళ్ల బియ్యాన్ని సేకరించి ఎమ్మెల్యేకు అందించారు. అదే విధంగా కల్లూరు చౌదరి హోటల్ ఆధ్వర్యాన రూ.20వేల నగదును ఎమ్మెల్యేకు అందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మురళీకృష్ణ, డైరెక్టర్లు సుజాత, రాకేష్, రవికుమార్, ఏసుబాబు పాల్గొన్నారు.

రుణాలు రెన్యూవల్ చేయించుకోవాలి



సొసైటీ చైర్మన్ శ్రీనివాసరావు

కారేపల్లి: రైతులు తమ పంట రుణాలను తప్పనిసరిగా రెన్యూవల్ చేయించుకోవాలని కారేపల్లి విశాల సహకార పరపతి సంఘం చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం సొసైటి కార్యాలయంలో జరిగిన పాలకవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. కారేపల్లి సొసైటిలో ఇప్పటివరకు 1,310మంది రైతులకు రూ. 5.13కోట్లు రుణమాఫీ అయిందని.. వారంతా తిరిగి రెన్యూవల్ చేయించుకుంటేనే తిరిగి రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. 3శాతం వడ్డీ రాయితీ వస్తుందన్నారు. సొసైటీలో ప్రస్తుతం 20.20.0.13, డీఏపీ, 14-35-14, యూరియా 28.28.0 ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. రైతులు ఆధార్‌కార్డులోని పేరు, సొసైటీలోని పేరు ఒకే విధంగా ఉంటేనే రుణమాఫీ వస్తుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు మంగీలాల్, డైరెక్టర్లు అయిలయ్య, రామారావు, పాపా, కార్యదర్శి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు ఆర్థిక సాయం



కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌కు చెక్కు అందిస్తున్న భజన బృందం

వైరా: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఖమ్మంలో ముంపుకు గురైన వరద బాధితులకు ఆర్థిక సాయం అందించాలని కోరుతూ వైరాలోని శ్రీ సాయి వాసవి భజన బృందం సభ్యులు రూ.14 వేల చెక్కును శనివారం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌కు అందజేశారు. కార్యక్రమంలో 5వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత, భజన బృందం సభ్యులు నూకల అన్నపూర్ణ, నందిగామ సుజాత, గజ్జట మణి, రాయల విజయలక్ష్మి, మిట్టపల్లి సుధా, సంగిశెట్టి గోమతి తదితరులు పాల్గొన్నారు.

దుస్తులు వితరణ..

మధిర: ఇల్లూరు బేతస్త ప్రార్థన మందిరం పాస్టర్ యం.దానియేలు సహకారంతో శనివారం హనుమాన్ కాలనీ వరద బాధితులకు దుస్తులు అందజేశారు.

పాఠశాలకు గ్యాస్ స్టౌ, సిలిండర్లు వితరణ

ఎర్రుపాలెం: మండలంలోని జమలాపురంలోని ప్రాథమిక పాఠశాలకు గ్రామానికి చెందిన దాతలు వీరమాచినేని వెంకటేశ్వరరావు, గొల్లపూడి నాగమల్లేశ్వరరావు, వెలగపూడి దుర్గాప్రసాద్‌లు రూ.10వేల విలువ చేసే గ్యాస్ స్టౌ, రెండు సిలిండర్లు వితరణ చేశారు. శనివారం దాతలు పాఠశాల హెచ్‌ఎం బాలకృష్ణకు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుడు నాగరాజు తదితరులున్నారు.

పీడీఎస్‌యూ సభలను విజయవంతం చేయండి

సత్తుపల్లిరూరల్/చింతకాని: ఈ నెల 30 హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో జరిగే పీడీఎస్‌యూ స్వర్ణోత్సవ సభను విజయంతం చేయాలని పీడీఎస్‌యూ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్, పూర్వ విద్యార్థి నాయకులు తెలిపారు. సత్తుపల్లిలో, చింతకానిలోని నాగులవంచ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశాల్లో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా స్వర్ణోత్సవ సభ పోస్టర్లను ఆవిష్కరించారు. శాస్త్రీయ విద్య, విద్యార్థుల సమస్యలు, హక్కుల కోసం పీడీఎస్‌యూ 50 ఏళ్లుగా సమరశీల పోరాటాన్ని నిర్వహిస్తుందన్నారు. ఈ సభకు విద్యార్థులు, ప్రగతిశీలవాదులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో రవి, రెహ్మాన్, లింగారావు, శ్రీను, మల్లికార్జున్, లాజర్, ప్రసాద్, మంగయ్య, శరత్, పుల్లయ్య, ఉదయ్, దుర్గారెడ్డి, సతీష్, సీతారాములు, జిల్లా ఉపాధ్యక్షులు నవీన్, చింతకానిలో.. పీడీఎస్‌యూ నాయకుడు నాగేశ్వరరావు, శ్రీను, వంశీ, వెంకట్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సర్దుబాటు సరికాదు..

మధిర: విద్యాసంవత్సరం మధ్యలో ఉపాధ్యాయుల సర్దుబాటు చేయడం సరికాదని పీఆర్‌టీయూ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఆర్.బ్రహ్మారెడ్డి డిమాండ్ అన్నారు. ఉపాధ్యాయుల సర్దుబాటు పేరుతో పాఠశాల విద్యాసంచాలకులు ఈ నెల 20న జిల్లా కలెక్టర్ లకు విడుదల చేసిన ఉపాధ్యాయ రేషనలైజేషన్ మార్గదర్శకాలు ప్రాథమిక విద్యకు తూట్లు పొడిచేలా ఉన్నాయని, తక్షణమే మార్గదర్శకల్లో మార్పు చేయాలన్నారు. మధిర మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఇఈ.సత్యనారాయణ రెడ్డి, సుధాకర్ నాయకులు రవికుమార్, అప్పారావు, ఎండి.జమీర్, నరసింహారావు, శాంతబాబు, శ్రీనివాసరావు, జ్యోతి, అనసూయ తదితరులు ఉన్నారు.

‘రైతులను అడ్డుపెట్టుకుని బీఆర్‌ఎస్ రాజకీయం’

కల్లూరురూరల్: రైతులను అడ్డుపెట్టుకొని బీఆర్‌ఎస్ పార్టీ రాజకీయాలు చేయడం సరికాదని కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. శనివారం కల్లూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్‌చౌదరి, కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్‌రావు, యాకూబ్ అలీ, సత్యంబాబులు మాట్లాడారు. కాల్వకు గండి పడి దానిని మరమ్మతు చేస్తుండగానే రైతులను రెచ్చగొట్టి ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. సమావేశంలో నాయకులు కృష్ణ, నగేష్, శివకుమార్, శ్రీనివాసరావు, తురాబుఅలీ, నర్సింహారావు పాల్గొన్నారు.